# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 451 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.29.08.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## కామారెడ్డి జిల్లాలో మంత్రి సీతక్క పర్యటన!



**కామారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 28**

తెలంగాణ రాష్ట్రంలోభారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మంత్రి సీతక్క, కామారెడ్డి జిల్లాలో పర్యటిస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నారు. ఆమె వెంట ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఉన్నారు. ప్రజలకు అందుతున్న అత్యవసర సేవల అందు బాటును సమీక్షించడంతో పాటు, వారిలో భరోసా నింపేలా చర్యలు చేపట్టారు. వర్ష బీభత్సం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క సూచించా రు. గత రెండు రోజులుగా జిల్లా కలెక్టర్, ఎస్పీ మరియు అధికార యంత్రాంగంతో వరద పరిస్థితిపై సమీక్షలు నిర్వహిస్తున్న మంత్రి సీతక్క, ప్రజల రక్షణ కోసం చర్యలను వేగవంతం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికే అన్ని రకాల సహాయ చర్యలు చేపట్టి, లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తోంది. జలమయమైన గ్రామాల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తూ, వారికి అవసరమైన సహాయాన్ని అందిస్తోంది. అధికార యంత్రాంగం మొత్తం 24 గంటలు అందుబాటులో ఉంటూ ప్రాణ, ఆస్థి నష్టం జరక్కుండా చర్యలు చేపడుతోంది. ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్, అగ్నిమాపక పోలీస్ టీంలు ఇప్పటికే రంగంలో దిగాయి. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసేలా మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.

## మహారాష్ట్ర-ఛత్తీస్‌గఢ్ బోర్డర్‌లో ఎన్‌కౌంటర్

మహారాష్ట్ర – ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని అటవీ ప్రాంతంలో బుధవారం ఎనిమిది గంటలపాటు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మహిళలుసహా నలుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ొ% మావోయిస్టులు ఉన్నారన్న సమాచారం విశ్వసనీయ వర్గాల ద్వారా పోలీసులకు అందింది. దీంతో మహారాష్ట్ర పోలీసులు, సిఆర్‌పిఎఫ్‌కు చెందిన రెండు క్విక్ యాక్షన్ టీమ్‌లు (క్యూఎటిలు) గడ్చిరోలి – నారాయణ్‌పూర్ సరిహద్దుల్లో గల కోపార్శి అటవీ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి.

## కామారెడ్డి జిల్లాలో వరద పరిస్థితిపై జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క టెలికాన్ఫరెన్స్



**కామారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 28**

కామారెడ్డి జిల్లాలో వరద పరిస్థితులపై జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, కలెక్టర్, ఎస్పీతో పాటు అన్ని విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అధికారులు జిల్లాలోని వర్షాల తీవ్రత, వరద ఉధృతి, నష్టపరిస్థితులపై మంత్రికి వివరాలు అందించారు. వర్షం తగ్గుముఖం పట్టినప్పటికీ, ఎలాంటి అప్రమత్తత లోపం జరగకుండా చూడాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. వర్షం పూర్తిగా ఆగే వరకు సహాయక చర్యలు నిరంతరం కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు.

మంత్రి సీతక్క ఆదేశాలు:

ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు ప్రత్యక్ష పర్యటనలు నిర్వహించాలి. లోతట్టు ప్రాంతాల ఇళ్లను పరిశీలించి, నీరు చేరిన ఇళ్లలోని ప్రజలను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలి. నీటి ముంపు ఉన్న ఇళ్ల నుంచి నీరు బయటికి పంపే చర్యలు చేపట్టాలి. విద్యుత్, వ్యవసాయ, మంచినీటి సరఫరా, పంచాయతీరాజ్ శాఖలు తక్షణం నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలి. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలకు మనోధైర్యం కల్పించాలి. గ్రామాల్లో శానిటేషన్ పనులను వేగవంతం చేసి వ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడాలి. వాగులు, చెరువుల వద్దకు ప్రజలు వెళ్లకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలి. ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరికలు జారీ చేసి ప్రజలను అప్రమత్తం చేయాలి. ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా అత్యంత జాగ్రత్తలు పాటించాలి. వాతావరణం అనుకూలించగానే స్వయంగా జిల్లాలో పర్యటించి పరిస్థితులను సమీక్షిస్తానని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.

## తెలంగాణలో వర్ష బీభత్సం సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష

**తెలంగాణలో మరో మూడు రోజులు కుండపోత వర్షాలు**
**కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ**
**పలు జిల్లాలకు ఆరెంజ్, మిగతా వాటికి ఎల్లో హెచ్చరికలు**
**భారీ వర్షాలపై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష**
**అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని ఆదేశం**
**పాత ఇళ్లలోని వారిని తరలించాలని కీలక సూచన**

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 28 బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రానున్న మూడు రోజుల పాటు రాష్ట్రంలో విస్తారంగా వానలు పడతాయని, ఈ నేపథ్యంలో కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. మరోవైపు, సంగారెడ్డి, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి సహా పది జిల్లాలకు ఆరెంజ్, మిగిలిన జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. ఈ అల్పపీడనం రాగల 24 గంటల్లో ఒడిశా తీరం వైపు కదిలే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా అప్రమత్తమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి, క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి




ఇబ్బందులు రాకుండా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా శిథిలావస్థకు చేరిన, పురాతన ఇళ్లలో నివసిస్తున్న వారిని వెంటనే గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో హైడ్రా, ఎస్‌డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక, పోలీసు బృందాలు నిరంతరం అందుబాటులో ఉండాలని సీఎం ఆదేశించారు. వినాయక చవితి ఉత్సవాల వేళ విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్‌కో సిబ్బందికి సూచించారు. నదులు, వాగులపై ఉన్న లోతట్టు వంతెనల వద్ద ప్రవాహం ఎక్కువగా ఉంటే రాకపోకలను తక్షణమే నిలిపివేయాలని చెప్పారు. చెరువులు, కుంటలకు గండ్లు పడే ప్రమాదం ఉన్నందున నీటిపారుదల శాఖ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరం చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులను సిద్ధంగా ఉంచాలని, అవసరమైన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆరోగ్య శాఖకు దిశానిర్దేశం చేశారు.










## మహిళలనూ చంద్రబాబు వెన్నుపోటు పొడిచారు-జగన్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 28**

ఉచిత బస్సు పథకం విషయంలో నమ్మించి మోసం చేశారు ఆర్టీసీలో 11,256 బస్సులు ఉన్నాయి-జగన్ కేవలం 6,700 బస్సుల్లోనే ఉచిత ప్రయాణం అమలవుతోంది అమ్మ ఒడి పథకాన్ని తొలి ఏడాది ఎగ్గొట్టారు 87లక్షల మంది పిల్లల్లో 30 లక్షల మందికి ఇవ్వడం లేదు మహిళలకు మేం ఇచ్చిన పథకాలన్నీ చంద్రబాబు రద్దుచేశారు ఉచిత సిలిండర్ల విషయంలోనూ మోసం చేస్తున్నారు రూ.4,100 కోట్లు అవసరమైతే రూ.747 కోట్లే ఇచ్చారు అందుకే బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ-జగన్

## వరద ప్రభావిత ప్రాంతాల్లో గురువారం రోజు సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 28**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని శాఖల అధికారులను సిబ్బందిని అప్రమత్తం చేశారు. ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు పురాతన ఇళ్లలో ఉంటున్న వారిని తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. తెలంగాణ జిల్లాల్లో ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది, ఇళ్లలోకి వరద నీరు చేరింది పంటలకు తీవ్ర నష్టం కలిగింది, మరోవైపు భారీ వర్షాలు నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం వరద ప్రభావిత ప్రాంతాలను గురువారం పరిశీలించనున్నారు ఉదయం 11 గంటలకు ఏరియల్ సర్వే ద్వారా మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, సిరిసిల్ల, జిల్లాలను సీఎం రేవంత్ రెడ్డి, పరిశీలించను న్నారు. కాగా బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రానున్న మూడు రోజుల పాటు రాష్ట్రంలో విస్తారంగా వానలు పడతాయని, ఈ నేపథ్యంలో కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. మరోవైపు, సంగారెడ్డి, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి సహా పది జిల్లాలకు ఆరెంజ్, మిగిలిన జిల్లాలకు ఎల్లో హెచ్చరిక లను జారీ చేసింది. ఈ అల్పపీడనం రాగల 24 గంటల్లో ఒడిశా తీరం వైపు కదిలే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా అప్రమత్తమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం ఉన్నతాధికారు లతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి, క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరంలో హైడ్రా, ఎస్‌డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక, పోలీసు బృందాలు నిరం తరం అందుబాటులో ఉండాలని సీఎం ఆదేశించా రు. వినాయక చవితి ఉత్సవాల వేళ విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్‌కో సిబ్బందికి సూచించారు. నదులు, వాగులపై ఉన్న లోతట్టు వంతెనల వద్ద ప్రవాహం ఎక్కువగా ఉంటే రాకపోకలను తక్షణమే నిలిపివేయాలని చెప్పారు.



# న్యాయస్వతంత్ర్యం – రాజకీయ వాక్చాతుర్యం మధ్య సవాలు

## కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వాక్యాలు వెనక్కి తీసుకోవాలి
## చుంచు కుమార్, ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

ఢిల్లీ ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 28:

ప్రశ్న 1: అమిత్ షా ఏమని చెప్పారు?
కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు – జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఇచ్చిన సల్వా జుదూమ్ తీర్పు వల్లే నక్సలిజం మరో రెండు దశాబ్దాలు బలపడింది.
ఆదివాసీల రక్షణ కోసం ఏర్పడిన సల్వా జుదూమ్ రద్దు అయింది.
పాఠశాలల్లో భద్రతా బలగాలు వెనక్కి పంపించబడ్డాయి.
దీంతో మావోయిస్టులకు పరోక్ష రక్షణ లభించింది.
ప్రశ్న 2: ఈ వ్యాఖ్యలపై ఎందుకు అభ్యంతరం?
చుంచు కుమార్ అభిప్రాయం:
ఉన్నత న్యాయస్థాన తీర్పులు ఎల్లప్పుడూ రాజ్యాంగ పరిమితులలోనే వస్తాయి.
జడ్జిపై నిందలు వేయడం అనేది న్యాయస్వతంత్ర్యానికి భంగం.
ఇలాంటి వ్యాఖ్యలు ప్రజలలో న్యాయవ్యవస్థపై నమ్మకం దెబ్బతీసే ప్రమాదం ఉంది.
ప్రశ్న 3: న్యాయస్వతంత్ర్యం ఎందుకు అంత ముఖ్యమైంది?
భారత రాజ్యాంగం మూడు స్తంభాలపై నిలుస్తుంది – చట్టసభ, కార్యనిర్వాహక, న్యాయస్థానం.
ఒకరి పనిలో మరొకరు జోక్యం చేసుకోరాదు.
న్యాయస్థాన తీర్పులు సాక్ష్యాలు / చట్ట ఆధారంగానే వస్తాయి.
రాజకీయ నాయకులు తీర్పులను వ్యక్తిగత దాడులుగా మార్చితే, ప్రజాస్వామ్య పునాది కదిలిపోతుంది.
ప్రశ్న 4: ఒక తీర్పే నక్సలిజానికి కారణమా?
సమాజ సమస్యలు ఎన్నో కోణాలపై ఆధారపడి ఉంటాయి.
నక్సలిజం వెనుక ఆర్థిక వెనుకబాటు, సామాజిక అసమానతలు, భూవివాదాలు, విద్యా లోపాలు ఉన్నాయి.
ఒకే తీర్పుని కారణమని చూపడం అంటే సంక్లిష్ట సమస్యను ఒక కోణంలోనే చూడటం.
ప్రశ్న 5: సమాజం, నాయకులు ఏమి చేయాలి?
ప్రతి ఒక్కరూ న్యాయస్థాన గౌరవం కాపాడాలి.
విమర్శలు ఆధారాలతో, బాధ్యతాయుతంగా ఉండాలి.
భద్రతా సమస్యలపై పార్లమెంటరీ కమిటీలు, సమగ్ర అధ్యయనాలు జరగాలి.
ప్రశ్న 6: ప్రజా ధర్మ పార్టీ ఎందుకు ప్రతిఘటించింది?
చుంచు కుమార్ వాక్యాల్లో




కేంద్ర హెూంశాఖ అమిత్ షా వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలి.
న్యాయస్థానంపై ప్రజల విశ్వాసం నిలబెట్టుకోవాలి.
విమర్శలు రాజకీయ వేదికలో కాకుండా పరిశోధనాత్మక చర్చలలో జరగాలి.
భవిష్యత్ తరాలకు గుణపాఠం కావాలి
భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించింది.
న్యాయస్వతంత్ర్యం ప్రజాస్వామ్య హృదయం.
రాజకీయ నాయకులు జాగ్రత్తగా, జవాబుదారీతనంతో మాటాడాలి.
వేమన మాటలు గుర్తుంచుకోండి:
"పలుకుబడి వాడక, పాలనలో నిజాయితీ చూపి – ప్రజల మేలు చేయుటే పరమ ధర్మం."

అమిత్ షా చేసిన వ్యాఖ్యలు కేవలం రాజకీయ వాదన మాత్రమే కాదు, రేపటి తరాలకు "న్యాయస్థానాన్ని ఎలా గౌరవించాలి, ప్రజాస్వామ్యాన్ని ఎలా కాపాడుకోవాలి" అన్న ప్రశ్నను ముందుంచాయి.

# "ప్రకృతి వైపరీత్యాలు..!

## మానవ తప్పిదాల ప్రతిబింబమా..? లేక సహజసిద్ధమా..?
## అతివృష్టి - ఆకాశం కన్నీళ్లు కార్చిన వేళ
## చుచ్చు కుమార్ ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు










హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 28:

ఇటీవలి కాలంలో ఎప్పుడూ చూడని విధంగా వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనాలు, సముద్రాలపై పెరుగుతున్న వాయు గుండ్రాలు, వాతావరణ మార్పులు అన్ని కలిపి విపరీత వర్షాలకు దారితీస్తున్నాయి. ఒక వైపు మితిమీరిన వర్షాలు, మరో వైపు ఎండల పీడన ఇవన్నీ ప్రకృతి తన సమతుల్యత కోల్పోతున్న సంకేతాలు.

మానవ తప్పిదాలు ప్రకృతి వైపరీత్యాలు
ప్రకృతి వైపరీత్యాలకు సహజ కారణాలే ఉన్నా, మానవ లోభం వాటిని మరింత తీవ్రమైనవిగా మార్చేస్తోంది.
అధికంగా అడవుల నరికి వేయడం
కోణాలు, కొండలపై బలవంతపు నిర్మాణాలు
ప్లాస్టిక్ దుర్వినియోగం
నదులలో చెత్త వేసి నీటి మార్గాలను మూసివేయడం
భూమి విస్ఫోటనాలు, భూకంపాలకు దారితీసే మైనింగ్ పనులు
ఈ చర్యలన్నీ ప్రకృతి సహజ ప్రవాహాన్ని అడ్డుకుని ఆగ్రహం రగిలిస్తాయి. ఫలితంగా – అతివృష్టి, వరదలు, భూకంపాలు, మట్టిచరియలు, తుఫానులు
సహజమైన దానికంటే తీవ్రంగా మారతాయి.
బంగాళాఖాతం – అల్పపీడనాల రహస్యం
సముద్రం పైభాగంలో తాపం పెరగడం,
వాతావరణంలో తేమ ఎక్కువ అవ్వడం,
గాలి పీడనంలో అసమాన మార్పులు
ఈ మిశ్రమం వల్లే బంగాళాఖాతం అల్పపీడనాల పుట్టినిల్లు అవుతోంది.
అందుకే ఒక వైపు వరదలు, మరో వైపు కరువు దాడి చేస్తున్నాయి.
నష్టాల భారం ఎవరి భుజాలపై?
పేద ప్రజలు – కూలిన ఇళ్లు, మునిగిన పంటలు
రైతులు – విత్తనాలు వృధా, అప్పులు రెట్టింపు
ప్రభుత్వం – రక్షణ చర్యల ఖర్చులు
సమాజం మొత్తం – ఆర్థిక, మానసిక ఆందోళనలు

నివారణ మార్గాలు

1. అడవులను కాపాడాలి – కొత్త మొక్కలు నాటాలి.
2. నదులు, వాగులను చెత్త రహితంగా ఉంచాలి.
3. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి.
4. ప్రకృతి సూత్రాలను పాటించే నిర్మాణాలు మాత్రమే అనుమతించాలి.
5. ప్రజలకు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు బలంగా ఉండాలి.
6. ప్రతి పౌరుడూ ప్రకృతిని గౌరవించే అలవాటు చేసుకోవాలి.

ప్రకృతి వైపరీత్యాలు ఎప్పట్నుంచో వస్తున్నవే. కానీ మన తప్పిదాలు వాటి దాడులను మరింత కఠినతరం చేస్తున్నాయి.

ప్రకృతిని జయించాలనుకోవడం కాదు, ప్రకృతితో సమతుల్యంగా జీవించడమే మానవుడి అసలైన జ్ఞానం.

# ఏపీ లో తక్షణమే అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయండి: ఏపీ హెూం మంత్రి అనిత




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 28

బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా ఏపీలో విస్తారంగా వర్షాలు పరిస్థితిపై హెూంమంత్రి అనిత సమీక్ష సహాయక చర్యలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేయాలని సూచన బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సహాయక చర్యలపై దృష్టి సారించిన మంత్రులు... అధికార యంత్రాంగానికి కీలక ఆదేశాలు జారీ చేస్తున్నారు. వర్షాల పరిస్థితిపై హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. పలు జిల్లాల కలెక్టర్లతో ఆమె ఫోన్‌లో మాట్లాడి, క్షేత్రస్థాయిలో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కృష్ణా నది పరీవాహక ప్రాంతాలు,ఇతర లోతట్టు ప్రాంతాల ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలని స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలోఅందుబాటులో ఉంటూ పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. అత్యవసరపరిస్థితులను ఎదుర్కొనేందుకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న హెూర్డింగులను, రహదారులపై కూలిన చెట్లనువెంటనే తొలగించాలనిమంత్రి ఆదేశించారు. మరోవైపు,విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తనశాఖఅధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాల కారణంగా విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉత్తరాంధ్రలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న కొన్ని ప్రాంతాల్లో భద్రతా కారణాల దృష్ట్యా విద్యుత్‌సరఫరానిలిపివేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకటి రెండు చోట్ల మినహా పెద్దగా సమస్యలు తలెత్తలేదనితెలిపారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని గొట్టిపాటి సూచించారు.

# రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు స్మశాన వాటిక కు స్థలం పరిశీలన



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మఖ్తల్ మున్సిపాలిటీ పరిధిలోని నందిని నగర్, ఎల్బీ కాలనీ, ఆనంపల్లి వీధి, శ్రీరాం నగర్, ఆజాద్ నగర్ కాలనీవాసులు... స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక డెయిరీ క్రీడా యువజన మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కి గతంలో వినతిపత్రం అందజేశారు. గతంలో పట్టణ శివారులోని తిరుమలయ్య చెరువులో ఖననం చేసే వారమని, అయితే చెరువు పూర్తిగా నిండి ఉండటం, స్థలాభావ సమస్యల కారణంగా ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు చేసేందుకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మరోచోట స్మశానానికి స్థలం కేటాయించాలని కోరారు. స్పందించిన మంత్రి స్థానిక తహసిల్దార్ కి ఆదేశాలను ఇవ్వడం జరిగింది, అందుకు అనుగుణంగా నేడు మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇరిగేషన్ ల్యాండ్ ను స్థానిక మున్సిపల్ కమిషనర్ తో కలిసి స్థలాన్ని అధికారులు పరిశీలించడం జరిగింది, సాధ్యమైనంత త్వరగా స్మశాన వాటిక సమస్యకు పరిష్కారం చూపిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో కాలనీవాసులు వల్లంపల్లి లక్ష్మణ్, కోల్పూర్ కొండయ్య , ఆనంపల్లి నారాయణ ,ఎ.రవి కుమార్, సూర్య టైలర్ అంజి ,వల్లంపల్లి మధు, రమేష్, నీలి రాము, గిరి ,కొత్తింటి నరేందర్ , ఆనంపల్లి రమేష్ , రాజు, లక్ష్మన్న, రాములు ,శేఖర్, గోపి, టైలర్ రాములు, అనిల్ , కొలిమి హనుమంతు, నీలి అనిల్ మందిపాల్ సతీష్, కాలనీ వాసులు మరియు రెవెన్యూ అధికారులు- మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ పట్టణంలో జనసేన లెజిటివ్ పార్టీ సమావేశం పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే






విశాఖ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 28

సేనతో సేనాని కార్యక్రమం విశాఖపట్నంలో జనసేన లెజిస్లేటివ్ పార్టీ సమావేశం విశాఖపట్నంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో సేనతో సేనాని కార్యక్రమం లో భాగంగా లెజిస్లేటివ్ పార్టీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యల పరిష్కారంపై వ్యూహాలు, రాబోయే రాజకీయ పరిస్థితులపై చర్చ జరిగింది. ప్రజలతో మరింత సన్నిహితంగా ఉండి, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఈ సమావేశంలో సంకల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, జనసేన ప్రధాన లక్ష్యం ప్రజాసేవ అని, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో ప్రజల కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.

# అదిలాబాద్ జిల్లాలో భారీ వర్షాలు! పలుచోట్ల వరదకు కొట్టుకుపోయిన రోడ్లు

అదిలాబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 28

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. నిర్మల్ జిల్లాలోని కుంటాల మండల పరిధిలోని కల్లూర్%-%కుంటాల రహదారి మార్గం ప్రమాదకరంగా మారింది. బుధవారం రాత్రి నుంచి కురిసిన భారీ వర్షాలతో రహదారి మార్గంలోని అందకూర్ అలుగు ఉధృతంగా ప్రవహించడం మూలంగా అక్కడి ప్రాంతంలోని రోడ్డు భారీ పరిమాణంతో కోతకు గురైంది. రోడ్డుకు ఒక వైపు అధిక భాగం కోతకు గురికావడం మూలంగా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది, అదిలాబాద్ నుంచి హైదరాబాద్ మార్గంలో వెళ్లే వాహనదారులకు నిర్మల్ పోలీసులు పలు సూచనలు చేశారు. ఆదిలాబాద్ నుంచి కామా రెడ్డి,మీదుగా హైదరాబాద్ వెళ్లే వాహనదారులు నిర్మల్ సమీపంలోని కొండాపూర్ బ్రిడ్జి నుంచి ఎడమ వైపునకు తిరిగి యూటర్న్ తీసుకుని వెళ్లాలని సూచించారు. కొండాపూర్ నుంచి మామడ ఖానాపూర్ మెట్,జగిత్యాల, కరీంనగర్, మీదుగా హైదరాబాద్ వెళ్ళవలసి ఉంటుందని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. వర్షం పరిస్థితి ఇలాగే కొనసాగితే కల్లూర్- కుంటాల రోడ్డు మార్గంలో పూర్తి స్థాయిలో రవాణాకు ఆటంకం కలిగే పరిస్థితులు న్నాయి. అంతే కాకుండా ఆ మార్గంలో రాకపోకలు



పూర్తిగా నిలిచే పరిస్థితులు నెలకొని ఉన్నాయి,భారీ వర్షం కురవడంతో వెంకూర్ లోవెల్ వంతెన సైతం ఉధృతంగా ప్రవహిస్తుంది అదేవిధంగా పంటలు నీట మునిగిపోయాయి. సోయా పత్తి, వరి,పంటలు నీట మునిగిపోవడంతో నెలకొరిగి పోయాయి భారీ వర్షానికి పంటలు దెబ్బతినడంతో రైతుల ఆందోళన చెందుతున్నారు.

# కేటీఆర్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 28**

భారీ వర్షాలు, వరదలపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది సీఎం , మంత్రులు అనుక్షణం అప్రమత్తంగా ఉన్నారు ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు మీలాగా మేము ఇంట్లో కూర్చోలేదు మీలాగా ఫామ్ హౌజ్ లో నిద్రపోవడం లేదు కేటీఆర్ వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం


# సచివాలయంలో ఉద్యోగులు సమయానికి రావడం లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 28**

సచివాలయంలో తన మంత్రిత్వ శాఖ పరిధిలోని శాఖలు, కార్పొరేషన్ల ఉద్యోగుల హాజరుపై మంత్రి తుమ్మల సమీక్ష ఉదయం 10.40 గంటలైనా విధులకు రాని ఉద్యోగులు.. మంత్రి తుమ్మల ఆగ్రహం

# ఐటీ ఉద్యోగిని కిడ్నాప్ చేసిన హీరోయిన్ లక్ష్మీ మీనన్ పోలీసుల గాలింపు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 28**

కొచ్చిలో ఓ బార్ వద్ద ఐటీ ఉద్యోగితో గొడవ పడ్డ మలయాళ హీరోయిన్ లక్ష్మీ మీనన్ ఈ క్రమంలో అతడు ఇంటికి వెళ్తుండగా అడ్డగించి, లక్ష్మీ మీనన్ ఆమె స్నేహితులు తమ కారులో బలవంతంగా ఎక్కించుకుని దాడి చేశారని ఆరోపణలు నటి స్నేహితులు ముగ్గురు అరెస్ట్..పరారీలోఉన్నలక్ష్మీ మీనన్ కోసం గాలిస్తున్న పోలీసులు

# నర్మాలలో బండి సంజయ్ కేటీఆర్ ముఖాముఖి



**కరీంనగర్ నివాస్ న్యూస్ ఆగష్టు 28**

నర్మాల వరద బాధితులను పరామర్శించే క్రమంలో ఆసక్తికర దృశ్యం చోటుచేసుకుంది. బాధితులను పరామర్శించిన అనంతరం బయలుదేరుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కాన్వాయ్ వద్దకు మాజీ మంత్రి కేటీఆర్ చేరుకున్నారు. వాహనం దిగిన బండి సంజయ్ కేటీఆర్ కు అభివాదం చేశారు."బాగున్నారా? అంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. కష్టపడుతున్నావ్" అంటూ కేటీఆర్ స్పందించగా, ఆ తరువాత బాధితులను పరామర్శించేందుకు కేటీఆర్ వెళ్లిపోయారు.

# పేదోడి ఇంటిపై పెద్దోళ్ల కన్ను

తర్లుపాడు : పైసలు ఉన్నోడికి సలాం చేయడం, పేదవాడిపై జులుం ప్రదర్శించడం ఇక్కడి అధికారులకు పరిపాటిగా మారింది. గత ప్రభుత్వంలో కొందరు అధికారులు అంటకాగారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటికీ తర్లుపాడులో అధికారుల తీరు మాత్రం మారడం లేదు. గత ప్రభుత్వం నాయకుల భజన చేస్తూ పేద ప్రజలపై జులుం ప్రదర్శిస్తున్నారు.

# పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో గన్నుంతాజ్ హెూటల్ క్రైమ్‌లో జగన్



**తిరుమల నివాస్ న్యూస్ ఆగస్టు 28**

2008లో పీపీపీ కింద 30.32 ఎకరాల భూమి.. దేవలోకం ప్రాజెక్టుకు ఇచ్చేలా ఎంఓయూ జరిగింది. అందులో 20 ఎకరాలు అజయ్‌కుమార్‌ను బెదిరించి ముంతాజ్ హెూటల్‌కు నాడు జగన్ కేటాయించాడు. ముంతాజ్ హెూటల్‌కు భూములు ఇచ్చేందుకు, అజయ్ అనే వ్యక్తిని జగనే స్వయంగా, తాడేపల్లి పిలిపించి, పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో గన్ పెట్టి బెదిరించి 20 ఎకరాలు వెనక్కి తీసుకుని ముంతాజ్ హెూటల్‌కు కేటాయించాడు. అజయ్‌కుమార్ రాతపూర్వకంగా ఇచ్చిన ఫిర్యాదు ఇది. ఏడు కొండల్లో భాగంగా ఉన్న ఆ భూమిని, సీఎం చంద్రబాబు సూచన మేరకు టీటీడీ వెనక్కి తీసుకోవాలని నిర్ణయించింది. ముంతాజ్ హెూటల్‌కు మీరు భూమి ఇచ్చి మాపై బురద చల్లుతారా ? పాయింట్ బ్లాంక్‌లో తుపాకీ పెట్టి మరీ భూమి లాక్కుని ముంతాజ్ హెూటల్‌కు ఎందుకు ఇచ్చావో, నువ్వు చెప్పు

# ముఖ్యమంత్రి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ శ్రీహర్ష



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 28**

గోలివాడ పంప్ హౌస్ హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పుష్పగుచ్ఛం తో స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష


# స్థానిక సంస్థల ఎన్నికలపై కేటీఆర్ టెలికాన్ఫరెన్స్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 28**

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా రూపకల్పనలో ప్రభుత్వం అక్రమాలకు పాల్పడే అవకాశం ఉంది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో గురువారం స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్.. ఓటర్ జాబితాలో బీఆర్ఎస్ సానుభూతిపరుల ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాలని పార్టీ నాయకులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సంఘం ఇచ్చే ఓటర్ జాబితా ముసాయిదాను గ్రామస్థాయిలోనే పరిశీలించి అభ్యంతరాలను అధికారుల దృష్టికి వెంటనే తీసుకువెళ్లాలని సూచించారు. ఓటర్ జాబితాలో అక్రమాలు,అవకతవకలు జరిగితే కమిటీ దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు. ఇందుకోసం ఎమ్మెల్సీలు ఎల్.రమణ, డా.దాసోజు శ్రవణ్, లీగల్ సెల్ ఇంఛార్జ్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసినట్లు కేటీఆర్ తెలిపారు.

# కుప్పంలో 2 కొత్త పారిశ్రామిక పార్కులను ఆమోదించిన ఏపీ ప్రభుత్వం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 28**

దీని ద్వారా లభించనున్న 8,000 ఉద్యోగాలు . ఈ రెండింటిలో పాడి పరిశ్రమ, పశువుల దాణా – పండ్ల గుజ్జు యూనిట్లు (మదర్ డెయిరీ) ఉన్నాయి.

# తెలంగాణ సభా సమరం ముహూర్తం రెడీ..!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 28**



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం పెట్టారు. ఈ నెల 30వ తేదీ నుంచి అసెంబ్లీ వర్షాకాల సమావేశాలను ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ మేరకు తాజాగా స్పీకర్ ప్రసాదరావు నోటిఫికేషన్ జారీ చేశారు. అయితే ఈ సమావేశాలను ఎన్ని రోజులు నిర్వహించాలి, ఏయే అంశాలను చర్చించాలనే విషయంపై సమావేశాలు ప్రారంభమైన రెండో రోజు బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. దీనికి అన్ని పార్టీల నేతలను ఆహ్వానిస్తున్నట్టు వెల్లడించారు.

సమరం ఖాయం!

వర్షాకాల సమావేశాల విషయానికి వస్తే అధికార పక్షం, విపక్షం బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం తప్పదని స్పష్టంగా కనిపిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై పినాకి చంద్రఘోష్ ఇచ్చిన నివేదికను సభలో ప్రవేశపెట్టి దీనిపై చర్చించి మాజీ సీఎం కేసీఆర్ పాలన బాగోతాన్ని తెలంగాణ సమాజానికి వివరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలోనే చెప్పారు. దీనిపై ఖచ్చితంగా బీఆర్ఎస్ అడ్డుతగలడంతోపాటు ఇటీవలి పరిణామాలను కూడా ప్రస్తావించనుంది. దీంతో సభ వాడివేడి చర్చలకు వేదిక కానుంది. ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ సారైనా సభకు వస్తారా, రారా అనే అంశంపై ఆసక్తి నెలకొంది. గతంలో ఒక్కసారి మాత్రమే ఆయన సభకు వచ్చారు. అది కూడా బడ్జెట్ సమావేశాల సమయంలో ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. ఆ తర్వాత ఈ 20 నెలల కాలంలో ఒక్కసారి కూడా సభకు రాలేదు. అనేకసార్లు సీఎం రేవంత్ రెడ్డి సహా స్పీకర్ ప్రసాదరావులు వ్యక్తిగతంగా కూడా కేసీఆర్ రావాలని విన్నవించారు. అంతేకాక బహిరంగ సభల్లో సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు సవాళ్లు విసిరారు. ఈ నేపథ్యంలో ఈ దఫా కేసీఆర్ వస్తారా, రారా అనేది చూడాలి. మరోవైపు బీఆర్ఎస్ కూడా తమ పార్టీ తరఫున విజయం సాధించి కాంగ్రెస్‌లో చేరిపోయిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలన్న పట్టుదలతో ఉంది. దీనిపై ఇటీవల సుప్రీంకోర్టు కూడా స్పీకర్‌కు గడువు విధించింది. ఈ క్రమంలో ఆయన ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ పరిణామాల క్రమంలో మరోసారి ఈ విషయాన్ని బీఆర్ఎస్ సభలో లేవనెత్తడం ఖాయమని తెలుస్తోంది. తద్వారా ఇరుపక్షాల మధ్య వాడివేడి మాటల యుద్ధం కొనసాగే అవకాశం ఉంది. అదేవిధంగా హైడ్రా, హైదరాబాద్‌లో జరుగుతున్న హత్యలు, దొంగతనాలు వంటి అంశాలు కూడా బీఆర్ఎస్‌కు ఆయుధాలుగా మారనున్నాయి.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన యువనేత కుంజా సూర్య



మంగపేట మండలం నివాస్ న్యూస్ ఆగస్టు 28

గురువారం రోజున రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధిమంత్రి సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు, గురువారంరోజు మంగపేట మండలం లోని రాజుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రీ బాలయ్య చిన్న కుమారుడు కర్రీ పుల్లయ్య ఇటీవల అనారోగ్యం తో స్వర్గస్థులు అవ్వగా వారి నివాసం వద్దకు వెళ్లి అయన చిత్ర పఠానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుంది అని భరోసానిచ్చి తెలంగాణరాష్ట్ర మంత్రి సీతక్క కుమారుడు యువ నాయకులు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్యన్న చొరవ తో అయన కుటుంబ సభ్యులకు 10,000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్రూ సమ్మయ్య,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, బ్లాక్ కార్యదర్శి తుమ్మూరి రాంరెడ్డి,

కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ చందర్లపాటి శ్రీనివాస్,సింగల్ విండో డైరెక్టర్ గంటా సునీత రామారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలన్న,సీనియర్ నాయకులు.. తుమ్మల ముఖర్జీ, తీగల మల్లారెడ్డి, పైయ్యావుల నర్సింహారావు,గంగెర్ల రాజారత్నం,బోనుగు హనుమంతరావ్, గంగెర్ల నాగరాజు, కొమరం సారయ్య,వీర్ల జయకృష్ణ,కర్రీ ఏడుకొండలు, కర్రీ శ్రీను, కర్రీ చిన్నోడు,సోలిపురం సత్యనారాయణ రెడ్డి,మరియు తదితరులు పాల్గొన్నారు

# ఉల్లాస్ తో.. నిరక్షరాస్యులు ఖల్లాస్ : హెచ్ ఎం డాక్టర్. షేక్.మీరా హుస్సేన్

**నివాస్ న్యూస్ మణుగూరు**



సామాజిక సాధికారతలో భాగంగా అందరికీ చదవడం, రాయడం నేర్పించడంలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలి.వాలంటరీ టీచర్స్ శిక్షకులు,ప్రాథమికోన్నత పాఠశాల కూనవరం ప్రధానోపాధ్యాయులు డాక్టర్. షేక్.మీరా హుస్సేన్ అన్నారు. సామాజిక సాధికారత కోసం అందరికీ చదవడం రాయడం నేర్పించడంలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని, ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) వాలంటరీ టీచర్స్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా కూనవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో వాలంటరీ టీచర్స్, వి.వో. ఏ.లు, డ్వాక్రా సంఘాల మహిళలను ఉద్దేశించి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ఉల్లాస్ కార్యక్రమాన్ని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో విద్యాశాఖ మరియు సెర్ప్ ఉమ్మడి భాగస్వామ్యంతో అమలు పరచబోతున్నారని అన్నారు. ముఖ్యంగా మహిళా సంఘాల్లో ఉన్న నిరక్షరాస్య మహిళలను, అక్షరాస్యులుగా మార్చడమే "ఉల్లాస్" ప్రధాన లక్ష్యం అన్నారు. చదవడం రాయడం ద్వారా మహిళల్లో బ్యాంకింగ్ రంగంలో ఆర్థిక క్రమశిక్షణ ,పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత ల పై అవగాహన కల్పించే ప్రయత్నం ఈ" ఉల్లాస్ "కార్యక్రమాల ద్వారా చేయబోతున్నామన్నారు. చదువు మధ్యలో మానివేసిన వారిని గుర్తించి, ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్ మరియు డిగ్రీ చదివే విధంగా ప్రోత్సహించి, తద్వారా స్కిల్ డెవలప్మెంట్ టెక్నికల్ కోర్సులు నేర్చుకొని ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం అని అన్నారు. నిరక్షరాస్యులకు అనువైన సమయాలలో వారి గ్రామంలోనే వాలంటరీ టీచర్స్ చదువు నేర్పిస్తారని అన్నారు. గ్రామస్థాయిలోని వాలంటీరీ టీచర్స్ కి శిక్షణ ఇచ్చి ప్రేరణ కలిగిస్తున్నామన్నారు. మనిషికి చదువు విజ్ఞాన నేత్రమని, కావున ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావడానికి ప్రయత్నం చేయాలన్నారు. 2047నాటికి భారతదేశం సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి ప్రతి పౌరుడు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఓ.ఏ.లు పి ధనలక్ష్మి, ఏ మల్లీశ్వరి, వాలంటరీ టీచర్స్ కే శ్రీలత టి శ్యామల పి ఇందిరా మరియు మహిళా సంఘాల మహిళలు కాకా కౌసల్య ,ఎడమ సంతోషి, కె .చంద్రకళ, పి .పద్మ, వై. వసంత ,టి .పాకటరత్నమ్మ, టి. ముత్తమ్మ, మహేశ్వరి, చుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డుచింతల పెల్లిగ్రామంలో గణపతి మండపాలలో ఘనంగా కొలువైతెరిన గణనాథుడు



**వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి ఆగస్టు 28**

వినాయక పుట్టినరోజు ఒక హిందూ పండుగ. దీనిని మాఘ శుక్ల చతుర్థి, తిల్కుండ్ చతుర్థి, వరద్ చతుర్థి అని కూడా పిలుస్తారు. ఈ సందర్భంగా జ్ఞానానికి అధిపతి అయిన వినాయకుడి జన్మదినాన్ని జరుపుకుంటారు. ఇది భారతదేశంలోని మహారాష్ట్రలో ఒక ప్రసిద్ధ పండుగ, పంచాంగం ప్రకారం మాఘ మాసంలో శుక్లపక్ష చతుర్థి రోజు గోవాలో కూడా జరుపుకుంటారు. గ్రెగోరియన్ క్యాలెండర్ నెల జనవరి/ఫిబ్రవరి నెలల్లో ఈ పండుగ వస్తుంది. 2022, ఫిబ్రవరి 4న వినాయక జయంతి జరిగింది. వినాయక జయంతి, వినాయక చవితి పండుగల మధ్య వ్యత్యాసం ఏమిటంటే, వినాయక చవితి పండుగ ఆగస్టు/సెప్టెంబరు భాద్రపద హిందూ మాసంలో జరుపుకుంటారు. మరో సంప్రదాయం ప్రకారం, వినాయక చవితి కూడా వినాయకుడి పుట్టినరోజుగానే పరిగణించబడుతుంది. ఈ పండుగను ఉత్తరప్రదేశ్‌లో తిలో చౌత్ లేదా సకత్ చౌతీస్ అని కూడా పిలుస్తారు, ఇక్కడ ఒక కుటుంబంలోని కొడుకు తరపున వినాయకుడిని ఆరాధిస్తారు. దీనిని మహారాష్ట్రలో తిల్కుండ్ చతుర్థి అని కూడా అంటారు.

## మెదక్ జిల్లా ఎస్ పి కార్యాలయం చేరుకున్న ముఖ్యమంత్రి



**మెదక్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 28**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ జిల్లా ఎస్ పి కార్యాలయానికి ప్రత్యేక చాపర్ ద్వారా చేరుకున్నారు. జిల్లాలో కొనసాగుతున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ప్రజలకు అందుతున్న సహాయ సహకారాలపై అధికారులు తో సమీక్ష నిర్వహించారు.

## మద్యం మత్తులో మహిళపై అఘాయిత్యానికి పాల్పడి కొట్టిన వ్యక్తిపై కేసు నమోదు.



**మందమర్రి నివాస్ న్యూస్ ఆగస్టు 28**

మందమర్రి పట్టణం ఫస్ట్ జోను కు చెందిన 55 సంవత్సరాలు గల మహిళను ఆమె ఇంటి ముందు నివాసముండే గంధం శ్రీకాంత్, తండ్రి పేరు. నరసయ్య వయసు. 31 సంవత్సరాలు, కులం. మన్నెపు, వృత్తి. సింగరేణి ఉద్యోగి, (టూ ఇంక్లైన్ గోదావరిఖని). అనునతను ఇంట్లో పప్పు ఉడికిందా లేదా చూడటానికి బాధితురాలిని ఇంట్లోకి పిలిచి, ఆమె లోపలికి వచ్చిన వెంటనే తలుపులు మూసి ఆమెను చేతులతో ఇష్టం వచ్చినట్లు కొడుతూ, వెయ్యి రూపాయలు ఇస్తాను నేను చెప్పినట్లు విను లేకుంటే నేను చంపేస్తాను అని బెదిరించాడు. ఆమె భయంతో గట్టిగా అరవడంతో, దగ్గర్లో ఉన్న బాధితురాలి కోడలు వచ్చి నిందితుని ఒక ఇంటి డోర్ కొట్టడంతో, నిందితుడు వెనుక గోడ దూకి పారిపోయాడు, ఈ సంఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మందమరి ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రేపు (29-08-25) విశాఖపట్నంలో పర్యటించనున్నారు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 28**

మంత్రి నారా లోకేష్ విశాఖ పర్యటన వివరాలు 29-08-2025 (శుక్రవారం)

ఉదయం

10.00 - 11.00 వైజాగ్ కన్వెన్షన్ లో జరిగే అర్థసమృద్ధి 2025- ఐసీఏఐ నేషనల్ కాన్ఫరెన్ లో పాల్గొంటారు.

11.30 - 12.15 విశాఖ చంద్రంపాలెం జడ్పీ హైస్కూల్ లో ఏఐ ల్యాబ్స్ ను ప్రారంభిస్తారు.

మధ్యాహ్నం

12.30 - 01.30 రాడిసన్ బ్లూ రిసార్ట్ లో ఏఐ ల్యాబ్స్ ను వర్చువల్ గా ప్రారంభిస్తారు.


03.00 - 04.00 విశాఖ నోవాటెల్ హోటల్ లో ఎయిరోస్పేస్ మానుఫ్యాక్చరింగ్ పై సీఐఐ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ లో పాల్గొంటారు.

సాయంత్రం

04.00 - 05.30 ఆంధ్రయూనివర్సిటీ కన్వెన్షన్ హాల్ లో జరిగే స్పోర్ట్స్ మీట్ లో పాల్గొంటారు.

06.00 - 07.30 విశాఖ రాడిసన్ బ్లూ రిసార్ట్ లో భారత మహిళా క్రికెట్ జట్టుతో మర్యాదపూర్వకంగా భేటీ కానున్నారు.

## ఎన్టీఆర్ జిల్లాలో భారీ వర్షాలు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 28**

ఎడతెరిపి లేని వానలకు మళ్లీ ఉప్పొంగిన కట్టలేరు వాగు. కోతకు గురైన తాత్కాలిక రోడ్డు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో ఎడతెరిపి లేని వానలు. రెండు రోజులుగా కురుస్తున్న వానలతో రోడ్లన్నీ జలమయం. వర్షాలు, వరదలతో అల్లూరి జిల్లా విలీన మండలాలు అతలాకుతలం. చింతూరు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న శబరి నది. 40 గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు. శబరి నదికి వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం. ప్రకాశం జిల్లా దోర్నాల మండలంలో భారీ వర్షం. గంటవానిపల్లి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న తీగలేరు వాగు.

## నల్లగొండ జిల్లాలో వ్యక్తి దారుణ హత్య?



**నల్లగొండ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 28**

నల్లగొండ జిల్లా కేంద్రంలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు.కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి కాలేజీ అన్నపూర్ణ క్యాంటీన్ వద్ద రక్తపు మడుగులో ఉన్న వ్యక్తిని గురువారం ఉదయం వాహనదారులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వన్ టౌన్ సీఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యం లో, సిబ్బందితో హుటా హుటిన ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నా రు. చనిపోయిన వ్యక్తి చింతికింది రమేష్,(42)గా గుర్తించారు. మూడు నెలల క్రితమే కుటుంబ కలహాలతో భార్య పుట్టింటికి వెళ్ళినట్లు తెలుస్తుంది, కొన్ని ఏండ్లుగా బీ టీ ఎస్ కాలనీలోని ఓ ఇంటిలో నివసిస్తు డ్రైవర్‌గా పని చేస్తున్నట్లుగా స్థానికులు చెబుతున్నారు.అయితే చెవి పైన గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లతో కొట్టి చంపేశారని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## పొదిలిలో రోడ్డు ప్రమాదం

ప్రకాశం : పొదిలిలో నేడు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తలమలలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న గాలిగుట్టి రమేష్, అక్కడే సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నసృజన త్రిచక్ర వాహనంపై వెళ్తున్నారు. ప్రధాన రహదారి సచివాలయం మలుపు వద్ద కుడి వైపుకు రోడ్డు క్రాస్ చేస్తుండగా వెనక నుంచి మోటార్ సైకిల్ పై వస్తున్న యువకుడు వేగంగా ఢీ కొట్టాడు . దీంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. రమేష్ తలకు బలమైన గాయాలు కావడంతో పొదిలి వైద్యశాలలో ప్రాథమిక చికిత్స అనంతరం ఒంగోలు తరలించారు.

# గణనాథుని ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

### ఏపీ అభివృద్ధికి ఆటంకం రాకూడదని ప్రార్థించా
### అందరిలో ఐక్యాతా భావాన్ని పెంచే పండుగ వినాయక చవితి
### రూ.30 కోట్లతో గణేశ్ మండపాలకు ఉచితంగా విద్యుత్ ఇస్తున్నాం
### విజయవాడలో మహాగణపతి విగ్రహాన్ని దర్శించుకున్న సీఎం

**విజయవాడనివాస్ న్యూస్ ఆగస్టు 28**

విఘ్నేశ్వరుని దివ్య ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో, రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఏపీ అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు రాకుండా చూడాలని గణపతిని ప్రార్థించానని చెప్పారు. విజయవాడ సితార సెంటర్‌లో డూండీ గణేశ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 72 అడుగుల మహాగణపతిని ముఖ్యమంత్రి చంద్రబాబు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ దేశంలో ప్రజలంతా ఘనంగా జరుపుకునే అతిపెద్ద పండుగ వినాయకచవితి అని అన్నారు. గణేష్ చతుర్థతి అంటే తనకు నాకు చాలా ఇష్టమని, చిన్నతనం నుంచి ఈ పండుగను బాగా చేసుకునే వాళ్లమని అన్నారు. డూండీ గణేశ్ సేవా సమితి నిర్వహించినట్టే తాము ఉత్సవాలను ఘనంగా నిర్వహించే వారమని సీఎం అన్నారు.

రాష్ట్రంలో గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం

గత ప్రభుత్వంలో గణేశ్ ఉత్సవాలు చేసుకోవాలంటే అన్నీ విఘ్నాలే. పండుగ చేసుకోవాలన్నా, మైక్ పెట్టాలన్నా సవాలక్ష ఆంక్షలు పెట్టారు. ప్రతి దానికీ అనుమతులు తీసుకోవాలని ఇబ్బందులు పెట్టారు. కానీ మన ప్రజా ప్రభుత్వంలో అలాంటి ఇబ్బందులు లేకుండా గణేశ్ మండపాలను ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీనివల్ల ప్రభుత్వంపై రూ.30 కోట్ల భారం పడుతుంది. అయినప్పటికీ భక్తుల సౌలభ్యం కోసం ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.

జలాశయాల్లో పుష్కలంగా నీరు

దేశంలో ఎక్కడాలేని అభివృద్ధి, సంక్షేమం మన రాష్ట్రంలో జరుగుతున్నాయి. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేసి వాడవాడలా బ్రహ్మాండంగా గణేశ్ ఉత్సవాలు జరుపుకుంటున్నాం. ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను పటిష్ట పరిచేలా సర్క్యులర్ ఎకానమీ తీసుకొచ్చాం. వరుణదేవుడి



ఆశీస్సులతో వర్షాలు పుష్కలంగా పడి అన్ని జలాశయాల్లో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి. త్వరలో గోదావరి పుష్కరాలు రానున్నాయి. గతేడాది వచ్చిన బుడమేరు వరదను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలను ఆదుకున్నాం. బుడమేరుకు వరద రాకుండా శాశ్వత చర్యలు తీసుకుంటున్నాం. 72 అడుగుల అతిపెద్ద మట్టి గణపతిని ఏర్పాటు చేసిన డూండీ సేవా సమితి సభ్యులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. విగ్రహం ఏర్పాటు చేసిన చోటే నిమజ్జన ఏర్పాట్లు చేయడం చాలామంచి కార్యక్రమం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

# డేంజర్ లో పోచారం ప్రాజెక్టు భయాందోళనలో 14 గ్రామాలు

**కామారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 28**

కామారెడ్డి జిల్లాలో కురిసిన కుండపోత వర్షాలకు జిల్లా అంతా అతలాకుతలం అయ్యింది. చెరువులు, కుంటల నిండి వాగులు నదుల మాదిరిగా ప్రవహిస్తున్నాయి. దీంతో నాగిరెడ్డిపేట మండలం పోచారం ప్రాజెక్టుకు భారీగా వరద వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు ఇప్పటికే పూర్తిగా నిండిపోయింది. అన్ని గేట్లు ఎత్తి నీళ్లు కిందికి పంపుతున్నారు. కానీ భారీ ఎత్తున వస్తున్న వరదకు ప్రాజెక్టు పై నుంచి దూకుతుండటంతో ఆందోళనకరంగా మారింది పరిస్థితి. గతంలో ఎన్నడూ లేనంతగా వర్షం పడుతుండడంతో బుధవారం (ఆగస్టు 27) ఒక లక్ష 15 వేల క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టులోకి వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1.82 టీయంసీలు. దీంతో ఇప్పటికే ప్రాజెక్టు పూర్తిగా నిండిపోయింది. ప్రాజెక్టు నిండటంతో వరద నీరు డ్యాం పై నుంచి దూకుతున్నాయి. మరోవైపు ఇన్ ఫ్లో ఎక్కువగా ఉడటంతో ప్రాజెక్టు ఓవర్ హెడ్ వద్ద బుంగ ఏర్పడింది.




దీంతో ఏ క్షణమైనా ప్రాజెక్ట్ కు ప్రమోదం సంభవించవచ్చునని అధికారులు ప్రకటించారు. ఏ క్షణం ఏం జరుగుతుందోనని గ్రామస్తులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. దాదాపు 14 గ్రామాలు ప్రభావితం అయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రాజెక్టు ఓవర్ హెడ్ వద్ద బుంగ ఏర్పడింది. ఏదైనా జరగకూడది జరిగితే ప్రాజెక్ట్ ప్రమాదంలోకి వెళ్తుందని చెబుతున్నారు. ప్రభావిత ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయించి సురక్షిత స్థలాలకు తరలిస్తున్నారు అధికారులు.

# రేవంత్ రూపంలో ఉన్న వినాయక విగ్రహాన్ని తొలగించాలని రాజాసింగ్ డిమాండ్

### హైదరాబాద్ అఫూపురాలో సీఎం రేవంత్ రూపంలో గణేశ్ విగ్రహం
### రేవంత్ రెడ్డి దేవుడు కాదన్న రాజాసింగ్
### హిందూ సమాజం మనోభావాలను దెబ్బతీస్తాయని వ్యాఖ్య

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 28 హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూపంలో ఏర్పాటు చేసిన ఓ గణనాథుడి విగ్రహం వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. గోషామహల్ నియోజకవర్గం పరిధిలో నెలకొల్పిన ఈ విగ్రహంపై స్థానిక ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది హిందూ మనోభావాలను కించపరచడమేనని ఆరోపిస్తూ, విగ్రహాన్ని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు.

వివరాల్లోకి వెళితే, వినాయక చవితి వేడుకల సందర్భంగా గోషామహల్ నియోజకవర్గంలోని అఫూపురాలో తెలంగాణ ఫిషరీస్ కమిటీ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్ ఆధ్వర్యంలో ఒక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డిని పోలినట్లుగా రూపొందించారు. ఈ విషయం తెలుసుకున్న రాజాసింగ్




తీవ్రంగా స్పందించారు.

"సీఎం రేవంత్ రెడ్డి దేవుడు కాదు, ఆయన రూపంలో విగ్రహం పెట్టడం సరికాదు" అని రాజాసింగ్ వ్యాఖ్యానించారు. ఈ విగ్రహాన్ని, మండపాన్ని వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు లేఖ రాశారు. ముఖ్యమంత్రిపై గౌరవంతోనే విగ్రహం పెట్టి ఉండవచ్చని, కానీ ఇలాంటి చర్యలు హిందూ సమాజం మనోభావాలను దెబ్బతీస్తాయని తన లేఖలో పేర్కొన్నారు. మత విశ్వాసాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆయన సూచించారు.

## పరిమిత పొగాకు సాగుకు అనుమతి

పొదిలి : ఈ ఏడాది పంటకాలానికి రైతులకు పొగాకు పంటకి 142 కేజీలకు మాత్రమే అనుమతిస్తున్నట్లు ఒంగో లు పొగాకు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి ఎం సత్య శ్రీనివాస్ తెలిపారు. పొగాకు నారుమడుల పెంపకం, నియంత్రణ కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రాంతీయ ప్రత్యేక అధికారుల బృందం క్షేత్ర పర్యటన మండలంలోని సలకనూతల, మూగచింతల, మాదాలవారిపాలెం గ్రామాల్లో జరిగింది. ముందుగా పొగాకు బోర్డును సందర్శించి రైతులతో మాట్లాడి అవగాహన కల్పించారు.

# మోదీ ఎందుకు ఇలా చేస్తున్నారో అమెరికా ఆర్థికవేత్త ఆశ్చర్యం

**ట్రంప్ టారిఫ్ లు తగ్గించుకునే అవకాశం భారత్ చేతుల్లోనే ఉందన్న పీటర్ నవారో**
**రష్యా నుంచి చమురు కొనడం ఆపేసిన మరునాడే అదనపు సుంకాలు రద్దు**
**ఉక్రెయిన్ పై రష్యా దూకుడుకు పరోక్షంగా మోదీ ప్రోత్సహిస్తున్నారంటూ ఆక్షేపణ**

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 28

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అదనపు సుంకాలను తగ్గించుకునే అవకాశం భారత్ కు ఇప్పటికీ ఉందని వైట్ హౌస్ సలహాదారు, ఆర్థిక వేత్త పీటర్ నవారో పేర్కొన్నారు. రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లను ఆపేసిన మరుసటి రోజే అదనపు సుంకాలు రద్దు చేస్తామని చెప్పారు. ఇక దీనిపై నిర్ణయం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల్లోనే ఉందని వ్యాఖ్యానించారు. నరేంద్ర మోదీ పరిణతి చెందిన నాయకుడని కీర్తిస్తూనే ఆయన ఎందుకు ఇలా చేస్తున్నారో అంతుబట్టడం లేదని నవారో విమర్శించారు. ఉక్రెయిన్ పై రష్యా దూకుడుకు పరోక్షంగా మోదీనే కారణమని ఆక్షేపించారు. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగేందుకు ఇండియానే కారణమని, ఇది 'మోదీ యుద్ధం' అని నవారో ఆరోపించారు. భారత్‌పై అమెరికా విధించిన అదనపు సుంకాలు అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పీటర్ నవారో ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి రాయితీపై భారత్ కొనుగోలు చేస్తున్న ముడి చమురు వల్ల ఉక్రెయిన్ పై దాడులు పెరుగుతున్నాయని పీటర్ నవారో చెప్పారు. ముడి చమురు అమ్మకాల ద్వారా సమకూరుతున్న డబ్బుతో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెచ్చిపోతున్నారని, ఉక్రెయిన్ లో విధ్వంసం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి నెలకొనాలంటే భారత్ సహకరించాలని పీటర్ నవారో అభిప్రాయపడ్డారు.




# దేశవ్యాప్తంగా నిరుద్యోగ యువతకు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ ఆర్ బి) భారీ గుడ్ న్యూస్

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 28

దేశవ్యాప్తంగా నిరుద్యోగ యువతకు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ ఆర్ బి) భారీ గుడ్ న్యూస్ చెప్పబోతోంది. రాబోయే రోజుల్లో రైల్వేలో అనేక ఖాళీల భర్తీకి అధికారిక నోటిఫికేషన్ విడుదల కానుంది. ముఖ్యంగా సెక్షన్ కంట్రోలర్ పోస్టులు కోసం ప్రత్యేక నోటిఫికేషన్ (CEN No.04/2025) తీసుకురానున్నట్లు సమాచారం.

నోటిఫికేషన్ వివరాలు..

ఖాళీల సంఖ్య..

మొత్తం 368 పోస్టులు దేశవ్యాప్తంగా భర్తీ కానున్నాయి. అన్ని రైల్వే జోన్‌లలోనూ ఈ ఖాళీలు అందుబాటులో ఉంటాయి.

దరఖాస్తు వివరాలు..

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: సెప్టెంబర్ 15, 2025

చివరి తేదీ: అక్టోబర్ 14, 2025

అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.

అర్హతలు – వయస్సు..

వయస్సు పరిమితి: 20 నుంచి 33 సంవత్సరాల మధ్య.

రిజర్వేషన్ వర్గాలకు వయస్సు సడలింపు:

ఓ బి సి అభ్యర్థులకు – 3 సంవత్సరాలు

SC/ST అభ్యర్థులకు – 5 సంవత్సరాలు

దివ్యాంగ అభ్యర్థులకు – 10 సంవత్సరాలు

విద్యార్హత.

పోస్టు ప్రకారం విద్యార్హతలు భిన్నంగా ఉంటాయి. పూర్తి వివరాలు అధికారిక నోటిఫికేషన్‌లో అందుబాటులో ఉంటాయి.

జీతం / సౌకర్యాలు..

ఎంపికైన వారికి నెలకు రూ.35,400 వరకు ప్రాథమిక జీతం లభిస్తుంది.

అదనంగా, డిఏ, హెచ్‌ఆర్ఏ, ట్రావెల్ అలవెన్సులు వంటి సౌకర్యాలు కూడా లభిస్తాయి.

రైల్వే ఉద్యోగులకు ఉచిత లేదా తక్కువ ధరలో ప్రయాణ సదుపాయం, మెడికల్ ఫెసిలిటీలు కూడా లభిస్తాయి.



నియామక ప్రక్రియ..

ఎంపిక కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సి బి టి) ద్వారా జరుగుతుంది.

సి.బి.టిలో అర్హత సాధించిన వారికి డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ టెస్ట్ నిర్వహిస్తారు.

ఫైనల్‌గా అన్ని అర్హతలు పూర్తి చేసిన వారిని నియామకం చేస్తారు.

పోస్టులు లభించే జోన్లు..

అహ్మదాబాద్, అజ్‌మేర్, బెంగళూరు, భోపాల్, భువనేశ్వర్, బిలాస్‌పూర్, చండీగఢ్, చెన్నై, గువాహటి, జమ్ము అండ్ శ్రీనగర్, కోల్‌కతా, మాల్దా, ముంబై, ముజఫర్‌పూర్, పట్నా, ప్రయాగ్‌రాజ్, రాంచీ, సికింద్రాబాద్, సిలిగురి, గోరఖ్‌పూర్, తిరువనంతపురం రీజియన్లలో పోస్టులు భర్తీ చేయబడతాయి.

ప్రస్తుతం ఈ నోటిఫికేషన్‌కు సంబంధించిన ప్రాథమిక వివరాలు మాత్రమే లభిస్తున్నాయి. రెండు, మూడు రోజుల్లో అధికారిక వెబ్‌సైట్‌లో పూర్తి నోటిఫికేషన్ రిలీజ్ కానుంది. అప్పుడు పోస్టుల సంఖ్య, అర్హతలు, పరీక్ష విధానం, ఎంపిక ప్రక్రియ వంటి వివరాలు క్లియర్‌గా తెలుస్తాయి.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో పొంగిపొర్లిన చెరువు.. నీట మునిగిన రోడ్లుకిలో మీటర్ల మేర ట్రాఫిక్




గజ్వేల్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 28

తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడుతున్నాయి. కామారెడ్డి,మెదక్ జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదయ్యింది. సిద్దిపేట జిల్లా గజ్వేల్- ప్రజ్ఞాపూర్ ఊరు చెరువు నిండి పొంగిపొర్లడంతో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రధాన రహదారి మునిగిపోయింది. పెట్రోల్ బంకులు, రోడ్డుకు ఇరువైపుల లోతట్టు ప్రాంతాలన్నీ నీట మునిగాయి. రోడ్లపై నీళ్లు చేరడంతో కిలో మీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. మరో వైపు ఆగస్టు 27 రాత్రి 7 గంటల నుంచి 10 గంటల వరకు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. నిర్మల్ ,నిజామాబాద్ ,కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగాం, జోగులాంబ గద్వాల్, కరీంనగర్, ఖమ్మం, మేడ్చల్ మల్కాజిగిరి, మహబూబాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల, మెదక్, ములుగు, నాగర్ కర్నూల్, నల్గొండ, నారాయణపేట, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో తదుపరి 2-3 గంటల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది.

# 11 ఏళ్లుగా నాతో కూడా ఫుట్‌బాల్ ఆడుకున్నారు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 28

కొండా విశ్వేషర్ రెడ్డి ఇచ్చిన ఫుట్‌బాల్ బహుమతిపై స్పందించిన రాజసింగ్ రానున్న రోజుల్లో చాలామంది బీజేపీ నాయకులు ఫుట్‌బాల్ బహుమతులు ఇస్తారు 11 ఏళ్లుగా పార్టీలోని బడా నాయకులు నన్ను కూడా ఫుట్‌బాల్ ఆడుకున్నారు సీనియర్ నాయకులకు టిక్కెట్లు ఇవ్వకుండా, అడ్డమైన వారిని పార్టీలోకి ఎందుకు తీసుకుంటున్నారు తెలంగాణలో బీజేపీని కాపాడాలని జాతీయ స్థాయి నాయకులను వేడుకుంటున్నాను

# అధునాతన సౌకర్యాలతో 'కురుగుంట్ల' హాస్పిటల్

టంగుటూరు: స్థానిక కొండపి రోడ్డులో ఒంగోలు, నెల్లూరు లాంటి జిల్లా కేంద్రాల్లో కూడా లేని అధునాతన నూతన పరికరాలు, ఆపరేషన్ థియేటర్లతో కురుకుంట్ల ఆశాలత మెమోరియల్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌ను టంగుటూరులో ఏర్పాటు చేయటం కొండపి, సింగరాయకొండ, జరుగుమల్లి లాంటి ప్రాంతాల ప్రజలకు బాగా ఉపయోగపడుతుందని ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ అన్నారు. రిటైర్డ్ ఐఆర్ఎస్ ఇన్కమ్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ కె సిల్వాన్ రాజు నిర్మించిన ఈ హాస్పిటల్లో గురువారం లాంఛనంగా ప్రారంభించారు. హాస్పిటల్ ప్రధాన ఓపి విభాగాన్ని ఐసీయూ కన్సల్టెన్సీ క్యాబిన్లను దామచర్ల సత్య లాంచనంగా ప్రారంభించారు. లామినార్ ఆపరేషన్ ప్రధాన థియేటర్ ను ఉపాస హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ జి ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ కె అనిల్ కుమార్, డాక్టర్ ఏ శ్రీనివాసరావు, డాక్టర్ కె పవన్ కుమార్ ప్రారంభించారు, ప్రసూతి విభాగాన్ని జయంత్ బాబు, ఫార్మసీ విభాగాన్ని డాక్టర్ కె కష్ణారావు, జనరల్ వార్డును తన్నీరు లక్ష్మయ్య రాష్ట్ర బీసీ నాయకులు ప్రారంభించారు. అనంతరం వచ్చిన ప్రజలందరికి ఉచిత ఓపి ద్వారా వైద్యం మందులు అందించారు.

# తెలంగాణలో వరద బీభత్సం రంగంలోకి దిగిన సైన్యం, వాయుసేన

**తెలంగాణను ముంచెత్తిన భారీ వర్షాలు, వరదలు**
**సహాయక చర్యల కోసం రంగంలోకి భారత సైన్యం**
**కామారెడ్డి, సిరిసిల్ల జిల్లాల్లో చిక్కుకున్న 30 మంది**
**బాధితుల రక్షణకు వాయుసేన హెలికాప్టర్ ఏర్పాటు**
**కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో రాజ్‌నాథ్ సింగ్ ఆదేశాలు**

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 28

తెలంగాణలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు తీవ్ర వరదలకు దారితీశాయి. కామారెడ్డి, సిరిసిల్ల జిల్లాల్లో వరద నీటిలో సుమారు 30 మంది చిక్కుకుపోవడంతో వారిని రక్షించేందుకు భారత వాయుసేన రంగంలోకి దిగింది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన విజ్ఞప్తి మేరకు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెంటనే స్పందించి సహాయక చర్యల కోసం హెలికాప్టర్‌ను పంపాలని ఆదేశాలు జారీ చేశారు.

బండి సంజయ్ నేరుగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. దీంతో హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లోని అధికారులకు తక్షణ ఆదేశాలు అందాయి. ఫలితంగా, వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వాయుసేన హెలికాప్టర్ సిద్ధమైంది.

మరోవైపు, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వరద పరిస్థితి అత్యంత తీవ్రంగా ఉండటంతో భారత సైన్యం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. ఆర్మీకి చెందిన ప్రత్యేక బృందాలు (ఫ్లడ్ రిలీఫ్ కాలమ్స్) రంగంలోకి దిగి, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక అధికారులతో కలిసి పనిచేస్తున్నాయని సదరన్ కమాండ్ ఒక ప్రకటనలో తెలిపింది. ఆర్మీ ఇంజనీరింగ్ టాస్క్‌ఫోర్స్‌లు దెబ్బతిన్న రహదారులను పునరుద్ధరిస్తూ, అడ్డంకులను తొలగిస్తున్నాయి. వైద్య బృందాలు బాధితులకు తక్షణ సేవలు అందిస్తున్నాయి. ప్రత్యేక బోట్లు, ఇతర పరికరాలతో వరదల్లో చిక్కుకున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు, వారికి అవసరమైన సహాయక సామగ్రిని అందజేస్తున్నారు.




భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులకు వరద నీరు పోటెత్తుతోంది. నల్గొండ జిల్లాలోని డిండి ప్రాజెక్టులోకి ప్రమాదకర స్థాయిలో వరద ప్రవాహం కొనసాగుతోంది. అలాగే, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి భారీగా ఇన్‌ఫ్లో వస్తుండటంతో అధికారులు 18 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# సిద్దిపేట పట్టణ కేంద్రంలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 28

ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతు. ఎన్నడూ లేని విధంగా సిద్దిపేటలో 10 సెంటీమీటర్ల వర్షం పడింది తొగుట మండలంలో 20 సెంటీమీటర్ల వర్షం పడి ప్రజలు ఇబ్బంది పడ్డారు గత 20 సంవత్సరాలలో సిద్దిపేటలో ఇలాంటి వర్షం ఎప్పుడు పడలేదు భారీ వర్షం వల్ల సిద్దిపేటలో పలు కాలనీలు జలమయమయ్యాయి సిద్దిపేటలో వచ్చిన వరదను తగ్గించడానికి నర్సాపూర్ చెరువుకు ఒక మీటర్ తొలిగించాము.. నర్సాపూర్ చెరువు నీటిని శనిగరం వాగు,మందపల్లి వాగు వైపు నీళ్లు మళ్లించాం భవిష్యత్తులో వరద వచ్చినపుడు ఎలా చర్యలు చేపట్టాలో ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళికలు చేయాలని సూచించడం జరిగింది ప్రజలు కూడా సహకరించాలి నాలాలు కబ్జాలు చేసి సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు కట్టడం వల్ల ఇలాంటి ఇబ్బందులు వస్తాయ్... నాలాలు కబ్జాలు చేసి ఇల్లు నిర్మించుకున్నాక వరదలు వస్తే బాధపడితే ఎలా లోతట్టు ప్రాంతాలలో తక్కువ ధరకు వస్తున్నాయని ఇల్లు నిర్మాణం విషయంలో ప్రజలు ఆలోచించుకోవాలి రానున్న రోజుల్లో ప్రజలు సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు నిర్మించుకోకూడదు.. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పరవేక్షణ చేయాలి.. ప్రజలు ఆందోళన చెందొద్దు..




# 48 గంటల్లో 65 సెంటీమీటర్ల వర్షపాతం కామారెడ్డిలో ఆల్ టైమ్ రికార్డు వర్షపాతం నమోదు




హైదరాబాద్, నివాస్ న్యూస్ ఆగస్టు 28

కామారెడ్డి జిల్లాలో గడిచిన 48 గంటల్లో 65 సెంటీమీటర్ల ఆల్?టైమ్ రికార్డ్ వర్షపాతం నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గురువారం (ఆగస్ట్ 28) ఉదయం నుంచి దాదాపు 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అవ్వగా.. ఓవరాల్?గా దాదాపు 76 సెంటీమీటర్ల వర్షపాతం రికార్డయిందని పేర్కొంది. వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు కురిసినట్లు తెలిపింది. అల్పపీడనం క్రమంగా బలహీనపడుతోందని.. దీని ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ మేరకు పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్, ఎల్లో అలర్ట్స్ జారీ చేసింది వాతావరణ శాఖ.

రెడ్ అలెర్ట్: నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి. ఈ జిల్లాలో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

ఆరెంజ్ అలర్ట్: ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్. ఈ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది.

ఎల్లో అలర్ట్: భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్. ఈ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవచ్చని అంచనా వేసింది.

బుధవారం (ఆగస్ట్ 27) నుంచి రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా మెదక్, కామారెడ్డి జిల్లాలను వర్షం ముంచెత్తింది. ఈ రెండు జిల్లాల్లో రికార్డ్ స్థాయిలో వర్షం కురిసింది. కుండపోత వానతో మెదక్, కామారెడ్డి జలమయమయ్యాయి. కొన్ని గ్రామాలు, పట్టణాలు పూర్తిగా నీట మునిగాయి. కొన్ని గ్రామాలకు గ్రామాలే జల దిగ్బంధం కావడంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడిపారు.వరుణుడు ఉగ్రరూపం దాల్చడంతో మెదక్, కామారెడ్డి జిల్లాల్లోని ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. భారీగా వరద నీరు రోడ్లపైకి చేరడంతో రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. ఎడతెరిపిలేని వర్షం, ఉప్పొంగి ప్రవహిస్తోన్న వరదలతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఈ క్రమంలోనే వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ టీములతో కలిసి పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు.

# తెలంగాణ ప్రాజెక్టులకు వరద ముప్పు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 28

తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న అతి భారీవర్షాల వల్ల పలు ప్రాజెక్టులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. కుండపోత వర్షాల వల్ల మిడ్ మానేరు రిజర్వాయర్ లోకి లక్ష క్యూసెక్కుల నీరు వస్తుందని తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులు చెప్పారు. మిడ్ మానేరు జలాశయంలో 17 గేట్లు తెరచి 45వేల క్యూసెక్కుల వరదనీటిని లోయర్ మానేరు జలాశయంలోకి విడుదల చేశారు. మరో 9,600 క్యూసెక్కుల నీటిని అన్నపూర్ణ రిజర్వాయరులోకి విడుదల చేశారు. నిజాంసాగర్, పోచారం ప్రాజెక్టులకు వరదనీరు భారీగా చేరింది. సింగూరు నది వరదనీరు చేరి నిండింది. బీబీపేటతోపాటు పలు చెరువులు నిండిపోయి ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నాయి.

జంట జలాశయాలకు వరద

హైదరాబాద్ నగరానికి మంచినీరందిస్తున్న జంట జలాశయాలు వరదనీటితో నిండిపోయాయి. ఉస్మాన్ సాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 1790 అడుగులు కాగా ప్రస్తుతం 1789 అడుగుల మేర నీరు చేరింది. దీంతో రెండు గేట్లు తెరచి 226 క్యూసెక్కుల వరదనీటిని మూసీనదిలోకి వదిలారు. హిమాయత్ సాగర్ రిజర్వాయరు పూర్తి స్థాయి నీటి మట్టం 1763 అడుగులు కాగా ప్రస్తుతం దీనిలోకి 1762.82 అడుగుల నీరు చేరింది. దీంతో ఒక గేటు తెరచి 339 క్యూసెక్కుల వరదనీటిని మూసీలోకి వదిలారు. మూసీ తీర ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

లోతట్టుప్రాంతాలు జలమయం

వరదనీటితో కామారెడ్డిలోని పలు లోతట్టుప్రాంతాలు జలమయం అయ్యాయి. వరదనీటి ప్రవాహంతో 44 నంబరు జాతీయ రహదారిని మూసివేశారు. కామారెడ్డి జిల్లాల్లో కేవలం 14 గంటల్లో 499 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. వరదనీరు పెరగడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలు చెందారు. గోస్కే రాజయ్య కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు సహాయం కోసం తమ పైకప్పులపైకి పరుగులు ఎక్కారు. నక్కవాగు వాగులో ఒక కుటుంబం కారు కొట్టుకుపోయింది.

కొట్టుకుపోయిన రైలు పట్టాలు

భిక్కనూర్-తల్మడ్ల, అకాన్‌పేట్-మెదక్ మధ్య రైలు పట్టాలు కొట్టుకుపోయాయి. దీంతో దక్షిణ మధ్య రైల్వే పలు రైళ్లను రద్దు చేసింది. మరికొన్ని రైళ్లను దారి మళ్లించింది. కమ్యూనికేషన్ లైన్లు దెబ్బతిన్నాయి. రాకపోకలు నిలిచిపోయి పలుగ్రామాలకు సంబంధాలు తెగిపోయాయి.

# విద్యార్థులకు అలర్ట్ ఈ జిల్లాల్లో నేడు విద్యాసంస్థలకు సెలవులు

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 28




తెలంగాణలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పలు జిల్లాల్లోని పాఠశాలలకు అధికారులు సెలవులు ప్రకటించారు.


ప్రధానంగా భారీ వర్షాల ప్రభావం అధికంగా ఉన్న కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిర్మల్, కొమురం భీం జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు సెలవులు ఇచ్చారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం.. ఈ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నందున రెడ్ అలర్ట్ జారీ చేశారు. అంటే ఈ ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల ఇప్పటికే రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది. కామారెడ్డి జిల్లాలో గత కొన్ని గంటల్లోనే దాదాపు 500 మిల్లీమీటర్ల వర్షం కురిసిందని వాతావరణ నిపుణులు వెల్లడించారు. ఈ అసాధారణ వర్షపాతం కారణంగా వాగులు, వంకలు, నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.

భారీగా వరదలు, నీరు నిలిచిపోవడం వల్ల రోడ్లపై రాకపోకలు కష్టంగా మారాయి. చాలా చోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. ఈ పరిస్థితుల్లో పాఠశాలలకు వెళ్లడం ప్రమాదకరమని భావించిన అధికారులు సెలవులను ప్రకటించారు. జిల్లా కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ప్రస్తుతం కామారెడ్డి జిల్లాలో అత్యంత భారీ వర్షపాతం కారణంగా అనేక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. మెదక్ జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. సిద్దిపేట జిల్లాలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. నిర్మల్ జిల్లాలోనూ రికార్డు స్థాయిలో వర్షం నమోదైంది, నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి.

ఈ ఐదు జిల్లాలతో పాటు, వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్న ఇతర జిల్లాల కలెక్టర్లు కూడా స్థానిక పరిస్థితులను బట్టి సెలవుల నిర్ణయం తీసుకునే అధికారం ఉందని ప్రభుత్వం తెలిపింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని, వరద నీరు ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. రాష్ట్రంలో సహాయక చర్యల కోసం విపత్తు నిర్వహణ బృందాలు సిద్ధంగా ఉన్నాయి. ఈ వర్షాలు మరో రెండు మూడు రోజులు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించింది.

భారీ వర్షాలు కురుస్తున్న కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో పరిస్థితిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో మెదక్, కామారెడ్డి జిల్లాల్లో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆ జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎలాంటి విపత్కర పరిస్థితులొచ్చినా.. ఎదుర్కొనేందుకు అన్ని విభాగాలను, అధికారులను సర్వసన్నద్ధంగా ఉండాలని, వెంటవెంటనే అవసరమైన సహాయక చర్యలను చేపట్టాలని చెప్పారు. పరిస్థితులకు అనుగుణంగా ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాల సాయం తీసుకోవాలని సీఎం రేవంత్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు.

# వచ్చే ఏడాది జనవరిలోనే ఇంటర్ పరీక్షలు ?



హైదరాబాద్ నివాస్ న్యూస్

ఆగస్టు 28తెలంగాణలో ఇంటర్ వార్షిక పరీక్షలను ఈ సారి జనవరి లోనే నిర్వహించేందుకు ఇంటర్మీడియట్ బోర్డ్ సర్కారుకి ప్రతిపాదనలు పంపినట్లు సమాచారం. ప్రతి ఏడాది ఇంటర్ ఎగ్జామ్స్‌ను ఫిబ్రవరి, మార్చిలో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ కొత్త నిర్ణయంతో పరీక్షలో ముందుగానే జరగనున్నా యి, దీనివల్ల విద్యార్థులకు జేఈఈ, నీట్ ఎఫ్ సెట్ సియుఈటి, యూజీ, వంటి ప్రవేశ పరీక్షలకు సిద్ధమయెందుకు తగినంత సమయం విద్యార్థులకు లభిస్తుందని కొందరు విద్యా నిపుణులు చెబుతున్నారు. దీంతో 2026లో జనవరి మధ్య లేదంటే ఫిబ్రవరి తొలి వారం నుంచి ప్రారంభించాలని అధికారులు యోచిస్తున్నారు. ప్రైవేటు కాలేజీల్లో సిలబస్ ను అక్టోబర్, నవంబర్‌లోపే పూర్తి చేస్తున్నారు. ఆ తర్వాత స్టూడెంట్లతో సిలబస్‌ను రివిజన్ చేయిస్తున్నారు. అనంతరం నీట్‌తో పాటు జేఈఈ, ఈఏపీసెట్ వంటి వాటిపై ప్రైవేటు కళాశాలలు దృష్టి పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా పోటీ పరీక్షల్లో ర్యాంకులు అధికంగా ప్రైవేటు కాలేజీల విద్యార్థులకే వస్తున్నాయి. ఈ విషయాన్ని ఇటీవల ఓ సమీక్ష సమావేశంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా గుర్తుచేశారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేందుకు అనుగుణం గా సమయం ఉండాలని ఇంటర్ బోర్డ్ అధికారులు యోచిస్తున్నారు. సర్కారు కాలేజీల్లో స్టూడెంట్లకు ఆలస్యంగా సిలబస్ పూర్తిచేయటం వంటి సమస్యలతో పోటీ పరీక్షలపై దృష్టి పెట్టడానికి ఛాన్స్ ఉండడం లేదు. దీంతో సిలబస్ త్వరగా పూర్తయ్యేలా బోర్డ్ పలు ప్రతిపాదనలు చేసింది. అయితే, ప్రభుత్వ కాలేజీల్లో సిలబస్ అంత త్వరగా పూర్తి కాదన్న వాదనలూ వినపడుతున్నాయి. కాగా, ఈసారి ఇంటర్ ఫలితాలను గతంలో ఇచ్చినదాని కన్నా ముందే ఇవ్వడానికి సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తుంది.

# వ్యాపారులకు శుభవార్త



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 28

వ్యాపారులకు గుడ్ న్యూస్ వీధి వ్యాపారులు మరియు చిరు వ్యాపారులకు రుణాలను అందించే పి ఎం స్వనిధి పథకాన్ని మార్చ్ 2030 వరకు పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం మొదటి ఏడాది ఇచ్చే రుణాన్ని పదివేల నుంచి 15 వేలకు, రెండో ఏడాది అమౌంటును 25 వేలకు పెంచుతూ కీలక నిర్ణయం.

# మరో పరువు హత్యఅనుమానం

## భర్త సమక్షంలో కూతురిని, ఆమె ఫ్రెండ్‌ని చంపేసిన తండ్రి



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 28

మహారాష్ట్ర నాందేడ్‌లో వివాహిత సంజీవని తన బాల్య మిత్రుడు లక్షణ్‌ను ఇంటికి పిలిపించుకుంది. ఇద్దరూ గదిలో ఉండగా చూసిన కుటుంబ సభ్యులు వివాహేతర సంబంధం ఉందని అనుమానించారు. దీంతో ఆగ్రహించిన తండ్రి.. సంజీవని భర్త సమక్షంలోనే వారిద్దరినీ క్రూరంగా హతమార్చాడు. అనంతరం మృతదేహాలను బావిలో పడేశారు. ఈ విషయం బయటకు రావడంతో పోలీసులు విచారణ చేపట్టి.. తండ్రి, భర్తను అరెస్టు చేశారు.

# తెలంగాణలోని ఆ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు రెడ్ అలర్ట్ జారీ

**నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు రెడ్ అలర్ట్**
**ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఉమ్మడి కరీంనగర్**
**జిల్లాలకు అతి భారీ వర్ష సూచన**
**ఐదు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ**




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 28

తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నేడు అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఉమ్మడి కరీంనగర్, మెదక్, వికారాబాద్ జిల్లాలకు అతి భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపింది. ఈ ఐదు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు వెల్లడించింది. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# బలహీనపడిన తీవ్ర అల్పపీడనం.




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 28

ఒడిశా దగ్గర తీరం దాటిన అల్పపీడనం... ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం... రాగల 3 గంటల్లో తెలంగాణలో పలు జిల్లాలకు భారీ వర్ష సూచన... హనుమకొండ, కామారెడ్డి, కరీంనగర్, మెదక్, మేడ్చల్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, సంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షం కురిసే ఆస్కారం ఉంది. సిద్దిపేట, వరంగల్ జిల్లాల్లో ఉరుములతో కూడిన వర్షం పడే అవకాశం.

# తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలు కామారెడ్డి జిల్లా అతలాకుతలం




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 28

తెలంగాణలో మూడు రోజుల ( ఆగస్టు 28 నుంచి) పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తెలంగాణలో కురుస్తున్న వర్షాలకు కామారెడ్డి జిల్లా అతలాకుతలం అయింది.

వాయువ్య బంగాళాఖాతం దాని పరిసరాల్లో ఒడిశా, వెస్ట్ బెంగాల్ తీరాలకు సమీపంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుంది. సముద్ర మట్టం నుంచి 5.8 కిలోమీటర్ల మధ్యలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది రాగల 24 గంటల్లో అల్పపీడనంగా బలపడనుందని వాతావరణ శాఖ వెల్లడించింది. తూర్పు ఆగ్నేయ దిశలో ఈశాన్య బంగాళాఖాతం వరకు వృత్తాకార పవన ద్రోణి కొనసాగుతుంది.

ఆదిలాబాద్... కొమరం భీమ్ఆసిఫాబాద్.. మంచిర్యాల... జయశంకర్ భూపాలపల్లి... ములుగు... భద్రాద్రి కొత్తగూడెం ... హనుమకొండ... వరంగల్ ... మహబూబాబాద్ ... కామారెడ్డి... మెదక్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

కామారెడ్డి ..మెదక్ .. నిర్మల్ జిల్లాలో నమోదైన అత్యంత భారీ వర్షాలు
కామారెడ్డి లోని అర్గొండా 43.3 cm
నిర్మల్ లోని అక్కాపూర్ 32.3 cm
మెదక్ లోని సర్ధాన లో 31.6 cm
కామారెడ్డి లో 29.5 cm
కామారెడ్డి లోని తడ్వాయి లో 28
నిర్మల్ లోని వడ్యల్ 27.9
కామారెడ్డి లోని బిక్నూర్ 27.9
మెదక్ లోని నాగపూర్ 27.7
కామారెడ్డి లోని పాత రాజంపేట 24.7
నిర్మల్ లోని విశ్వనాధ్ పేట 24, ముజిగి 23
మెదక్ చేగుంట 23
సిద్ధిపేట 18
కొమరం బీమ్ 17
నిజామాబాదు 17
కరీంనగర్ 16
ములుగు 15
రాజన్న సిరిసిల్ల 13
మంచిర్యాల 11
ఖమ్మం 11
జగిత్యాల 10
సంగరెడ్డి 10
యాదాద్రి భువనగిరి 10

వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం 16 ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షాలు నమోదు అయ్యాయి. తెలంగాణలో 43 ప్రాంతాల్లో అతి భారీ వర్ష సూచన.. హైదరాబాద్ లోని తెలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయి. ఈరోజు ( ఆగస్టు 28) 11 జిల్లాలకు భారీ వర్షం కురుస్తుంది. మిగతా అన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ ప్రకటించింది.

# మానుకోటలో భూ కబ్జాల లెక్కలు తేలుస్తా

అప్పనంగా సంపాదించుకున్న అక్రమార్కులను ప్రజల ముందు నిలబెడుతా
బిఆర్ఎస్ పదేళ్ళ పాలనలో ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి పలహారంలా పంచుకున్నారు
మానుకోట నియోజకవర్గ అభివృద్ధే నా.ధ్యేయం
ప్రజల ఆస్తులను దోచుకునిదాచుకున్న వారిని వదిలేది లేదు
మానుకోట లో మార్పు ను చూపిస్తా
మండిపడ్డ మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్
గత పదేళ్లలో మానుకోటలో గిరిజనులు ,యువత వలసలు వెళ్ళారు
మానుకోట నియోజక వర్గం కేంద్రం గానే రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి సన్నాహాలు
200 వందల ఎకరాల ప్రభుత్వ స్థలం గుర్తింపు
గత ప్రభుత్వంలో జరిగిన భూకబ్జాలపై విచారణ జరిపిస్తా



మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 28

మల్యాల లోనే హార్టికల్చర్ యూనివర్సిటీ మహబూబాబాద్, మల్యాలలలో పర్యటించి, ప్రజలతో, అధికారులతో మాట్లాడిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్